


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
EVENING EDITION
www.suryaa.com పేజీలు: 02

## సీనియర్లను గౌరవిస్తా.. పనిచేసేవాళ్లనే ప్రోత్సహిస్తా: లోకేశ్



మూడు రాజధానుల పేరుతో జగన్ ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడుతోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మండిపడ్డారు. మరో రెండు నెలల్లో టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ జరగకుండా చూసే బాధ్యత తనదని చెప్పారు. అనకాపల్లి జిల్లా మాడుగులలో నిర్వహించిన 'శంఖారావం' సభలో ఆయన మాట్లాడారు. "ఐదేళ్లుగా యువతకు ఉద్యోగ అవ[redacted]లు లేవు. విశాఖకు పెద్ద ఎత్తున ఐటీ పరిశ్రమలు తీసుకొస్తా[redacted]న్నారు. కానీ.. ఉన్నవి కూడా వెళ్లిపోయే పరిస్థితి. టీడీపీ-జనసేనను గెలి[redacted]చండి.. అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం. సీనియర్లు, జూనియర్లను [redacted]విస్తా.. పనిచేసేవాళ్లనే ప్రోత్సహిస్తా. ప్రజల్లో ఉండేవారిని వెతుక్కుంటూ వచ్చి నామినేటెడ్ పోస్టులు ఇస్తాం" అని లోకేశ్ అన్నారు.



## బ్రిటన్ స్కూళ్లలో మొబైల్ ఫోన్లపై నిషేధం

బ్రిటన్ ప్రధాన మంత్రి రిషి సునక్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పాఠశాలల్లో మొబైల్ ఫోన్‌లను నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. దీనిపై సోమవారం సోషల్ మీడియాలో వీడియో పోస్ట్ చేశారు. ఫోన్ల వల్ల తరగతి గదుల్లో విద్యార్థులు చదువుపై దృష్టి సారించడం లేదన్నారు. దీంతో విద్యార్థుల చదువుకు అంతరాయం కలగకుండా ఉండేందుకు చాలా పాఠశాలలు ఫోన్లను నిషేధించాయన్నారు. దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోనూ ఇది అమలవ్వాలన్నారు.

## కిమ్‌కు పుతిన్ బహుమతి



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నుంచి ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఓ కారును బహుమతిగా పొందారు. వ్యక్తిగత అవసరాలకు వాడుకునేందుకే దాన్ని ఇచ్చినట్లు కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. ఫిబ్రవరి 18న కిమ్ తరఫున ఆయన సోదరి కిమ్ యో జోంగ్, వర్కర్స్ పార్టీ ఆఫ్ కొరియా ప్రతినిధి పాక్ జోంగ్ ఛోన్ దాన్ని అందుకున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా కిమ్ యో జోంగ్ రష్యాకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇరువురు నేతల మధ్య ఉన్న ప్రత్యేకమైన బంధానికి ఇది నిదర్శనమని వ్యాఖ్యానించారు. రష్యా, ఉత్తరకొరియాపై అంతర్జాతీయంగా కఠిన ఆంక్షలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్‌లో పుతిన్, కిమ్ మాస్కోలో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఉక్రెయిన్‌పై యుద్ధం విషయంలో రష్యాకు ఉత్తర కొరియా సహకరిస్తున్నట్లు సమాచారం. రాకెట్లు, క్షిపణులు సహా పలురకాల ఆయుధాలను సరఫరా చేస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. ఉత్తర కొరియా మాత్రం ఈ ఆరోపణలను ఖండించింది.



## ఏపీసీసీ చీఫ్ షర్మిలకు ఝలక్..

### సొంత గూటికి మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే!

ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలకు మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి షాకిచ్చారు. ముఖ్యమంత్రి జగన్‌తో విభేదించి వైసీపీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన ఆయన.. తిరిగి సొంతగూటికి చేరుకోనున్నారు. మంగళవారం ఆయన తాడేపల్లిలో ముఖ్యమంత్రితో భేటీ కానున్నారు. ఆయనకు మంగళగిరిలో పార్టీ గెలుపు బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలుస్తున్నది. దీంతో పార్టీకి పునర్వైభవం కోసం ప్రయత్నిస్తున్న పీసీసీ చీఫ్ షర్మిళకు భారీ ఎదురుదెబ్బ తగిలినట్లయింది. ఆమె పార్టీ పగ్గాలు చేపట్టిన వెంటనే ఆర్కే కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. అయితే పార్టీలో జాయిన్ అయిన మొదటి రోజు సాయంత్రం కీలక సమావేశం జరిగింది. ఆ భేటీకి ఆర్కేను పిలువలేదని, కనీసం లోపలికైనా పిలుస్తారని చాలా సమయం గేటు వద్దే వేచి చూసిన ఆయన కోపంతో అక్కడి నుంచి వెనుదిరిగినట్లు తెలుస్తున్నది. దీంతో కాంగ్రెస్‌పై ఆయన కినుకవహించారని, ఇది గ్రహించిన విజయసాయి రెడ్డి మంతనాలు జరిపినట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే వైసీపీలోకి వచ్చేందుకు ఆర్కే కూడా ఓకే చెప్పినట్టు వార్తలు వస్తున్నాయి.

## రణవీర్ సింగ్‌తో రొమాన్స్ చేయనున్న కియారా!

[redacted]

వ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధంగా ఉంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.





## [redacted]0 శాతం మరాఠా రిజర్వేషన్‌కు మహారాష్ట్ర క్యాబినెట్ ఆమోదం

మరాఠాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రూపొందించిన ముసాయిదాకు మహారాష్ట్ర క్యాబినెట్ ఇవాళ ఆమోదం తెలిపింది. విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో మరాఠాలకు పది శాతం రిజర్వేషన్ ఇవ్వాలని సీఎం ఏకనాథ్ నేతృత్వంలోని సర్కార్ నిర్ణయించింది. మరాఠా కోటా బిల్లును మహా అసెంబ్లీలో ప్రవేశపెట్టడం గత దశాబ్ద కాలంలో ఇది మూడవసారి. రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపేందుకే ఇవాళ ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మరాఠా కోటా కోసం మనోజ్ జారంగే పాటిల్ అనే సామాజిక కార్యకర్త జాల్నా జిల్లాలో నిరాహార దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే.మహారాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్(ఎంబీసీసీ) ఛైర్మెన్ జస్టిస్ సునిల్ శుక్రే ఇచ్చిన నివేదిక ఆధారంగా మరాఠాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించారు. మహారాష్ట్రలో ఇప్పటికు ఆర్థికంగా వెనుబడిన వర్గాల కోసం 10 శాతం రిజర్వేషన్ ఇప్పటికే అమలులో ఉన్నది. దాంట్లో కూడా మరాఠాలే అత్యధికంగా బెనిఫిట్ అవుతున్నట్లు తెలుస్తోంది. గతంలో ఫడ్నవీస్ ప్రభుత్వం మరాఠాలకు రిజర్వేషన్ కల్పిస్తూ నిర్ణయం తీసుకున్న రీతిలోనే.. ఇప్పుడు ఏకనాథ్ షిండే నేతృత్వంలోని సర్కారు కూడా విద్యా, ఉద్యోగాల్లో మరాఠాలకు పది శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయించింది. అసెంబ్లీలో రిపోర్టును సమర్పించిన తర్వాత.. ఆ రిజర్వేషన్లు ఇవ్వనున్నట్లు సీఎం ఇటీవల వెల్లడించారు.




## కారు-ఆటో ఢీకొని మంటలు.. ముగ్గురి సజీవ దహనం

ప్రకాశం జిల్లా బేస్తవారపేట మండలం పూసలపాడు వద్ద సోమవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. కారు-ఆటో ఢీకొని మంటలు చెలరేగాయి. దీంతో ముగ్గురు సజీవ దహనమయ్యారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స కోసం కంభంలోని ఆస్పత్రికి తరలించారు.

### ఓఆర్ఆర్ పైనుంచి కిందపడిన కారు.. ఇద్దరి మృతి

నార్సింగి సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ కారు అదుపుతప్పి ఓఆర్ఆర్ పైనుంచి కిందపడటంతో ఇద్దరు మృతి చెందారు. ప్రమాద సమయంలో వాహనంలో ఐదుగురు ఉన్నారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురిని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అమ్మకానికి విశాఖ ఉక్కు భూములు

ఏపీలోని విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకే కేంద్రం మొగ్గుచూపుతోంది. తాజాగా పరిశ్రమకు చెందిన స్థలాల అమ్మకాలను వేగవంతం చేసింది. మద్దిలపాలెంలో 22.90 ఎకరాలు, గాజువాకలో 2 ఎకరాలు, పెదగంట్యాడలో 434 చదరపు గజాల అమ్మకానికి ప్రకటన విడుదల చేసింది. వీటి విలువ రూ.1600 కోట్ల వరకు ఉంటుంది. కాగా, పరిశ్రమకు గనులు కేటాయించి, ఆర్థిక భరోసా కల్పించాలని, సెయిల్‌లో విలీనం చేయాలని కార్మికులు కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నారు.






## నేడు రాష్ట్రానికి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నేతృత్వంలోని నిపుణుల బృందం నేడు(మంగళవారం) రాష్ట్రానికి రానుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన అన్నారం(సరస్వతీ) బ్యారేజీని ఎన్‌డీఎస్‌ఏ అధికారులు పరిశీలించనున్నారు. బ్యారేజీలో వాటర్ లీకేజీ విషయాన్ని ఇంజనీర్లు నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ దృష్టికి తీసుకెళ్లగా.. మూడు బ్యారేజిల్లో నీళ్ల స్టోరేజి అంశాన్ని ఎన్‌డీఎస్‌ఏకు ప్రభుత్వం అప్పగించింది. ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చే నివేదికతోనే మరమ్మత్తులు చేయాలా వద్దా అనే అంశంపై కాంగ్రెస్ సర్కార్ నిర్ణయం తీసుకోనుంది. మరమత్తుల కోసం అన్నారం బ్యారేజీలో ఇప్పటికే స్టోరేజ్ వాటర్ రిలీజ్ చేయాలని ఎన్‌డీఎస్‌ఏ సూచించిన క్రమంలో రాత్రికి రాత్రే గేట్లు తెరిచి నీటిని పూర్తిగా విడుదల చేశారు అధికారులు. బ్యారేజీలో నిలువ ఉన్న మొత్తం 2.5 టీఎంసీల నీటిని కిందికి వదిలారు. ఇక అన్నారం నీళ్లు వదలడంతో మేడిగడ్డ దగ్గర పనులు ఆగిపోయాయి.కాగా ఈ బ్యారేజీలోపలుమార్లు సీపేజ్‌లు ఏర్పడగా.. ఆఫ్కాన్స్ సంస్థ ఇప్పటికే కెమికల్ గ్రౌటింగ్ చేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ మరోచోట చిన్న చిన్న సీపేజ్‌లు కనిపిస్తున్నాయి. దీంతో సీపేజ్‌లకు పూర్తిస్థాయి ట్రీట్‌మెంట్ చేయడంతోపాటు బ్యారేజీలోని లోపాలను కనుగొనేందుకు ప్రభుత్వం పార్సన్ సంస్థకు ఇన్వెస్టిగేషన్ బాధ్యతలను అప్పగించింది.




## మార్చి 9 తర్వాత లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్..!

సార్వత్రిక ఎన్నికల తేదీలపై కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు దాదాపు పూర్తయినట్లు తెలుస్తోంది. లోక్‌సభ, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఈసీ గత కొన్ని రోజులుగా రాష్ట్రాల్లో వరుస పర్యటనలు చేస్తున్న విషయం తెలిసిందే. రాజకీయ పార్టీలు, స్థానిక అధికారులతో సమావేశాలు నిర్వహించిన అధికారులు షెడ్యూల్‌ను సిద్ధం చేసినట్లు సమాచారం. మార్చి 9వ తేదీ తర్వాత ఈసీ ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దేశవ్యాప్తంగా లోక్‌సభతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. వీటితో పాటు జమ్మూకశ్మీర్‌లోనూ అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించాలని ఈసీ భావిస్తోంది. ఇందుకోసం మార్చి 8-9 తేదీల్లో కేంద్ర ప్రభుత్వ అధికారులతో ఈ బృందం సమావేశం కానున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. జమ్మూకశ్మీర్‌లో భద్రతా పరిస్థితులు, బలగాలపై అందులో చర్చించనున్నారు. ఆ తర్వాత మార్చి 12-13 తేదీల్లో ఈసీ బృందం జమ్మూకశ్మీర్‌లో పర్యటించి క్షేత్రస్థాయిలోని పరిస్థితులను పరిశీలించనుంది.

సూర్య www.suryaa.com EVENING EDITION 4PM




# కరీంనగర్‌లోని సుభాష్‌నగర్‌లో భారీ అగ్నిప్రమాదం.. పేలిన 5 గ్యాస్ సిలిండర్లు

కరీంనగర్‌లోని సుభాష్ నగర్‌లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. సుభాష్ నగర్‌లో ఉన్న ఓ ఇంట్లో ఒక్కసారిగా మంటలు చేలరేగాయి. క్రమంగా పక్కన ఉన్న పూరిళ్లకు వ్యాపించడంతో ఐదు వంట గ్యాస్ సిలిండర్లు పేలిపోయాయి. దీంతో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడిపడుతున్నాయి. పరిసర ప్రాంతాలకు మంటలు వ్యాపిస్తున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయడానికి ప్రయత్ని స్తున్నారు. ఇండ్లలో నివసిస్తున్నవారు మేడారం జాతరకు వెళ్లడంతో ప్రాణ నష్టం తప్పింది. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉన్నది.



# అత్యాచార బాధితురాలిపై కోర్టులోనే జడ్జి లైంగిక వేధింపులు

అన్యాయం జరిగితే చెప్పకునేందుకు బాధితులు కోర్టులను ఆశ్రయిస్తారు. అక్కడ ఉండే జడ్జిలే న్యాయ నిర్ణేతలుగా తమకు న్యాయాన్ని అందిస్తారని.. తమకు అన్యాయం చేసిన వారికి శిక్షలు వేస్తారని భావిస్తారు. కానీ అలాంటి చోటే న్యాయం జరగకపోతే బాధితులు ఎక్కడికి వెళ్లాలి. న్యాయం చేయాల్సిన వారే అన్యాయం చేస్తే వారి గోడు చెప్పేది ఎవరికి. వారికి న్యాయం అందించవారు ఎవరు. ఎందుకు ఇలాంటి మాటలు అనుకుంటున్నారా. నాకు అన్యాయం జరిగింది బాబు.. కొంచెం న్యాయం చేయండి. నన్ను బలవంతం చేసిన వాడికి శిక్ష వేయండి అని ఓ అత్యాచార బాధితురాలు కోర్టును ఆశ్రయించగా.. ఆ కోర్టులోనే బాధితురాలిపై జడ్జి లైంగిక వేధింపులకు దిగడం ప్రస్తుతం సంచ లనంగా మారింది. త్రిపురలోని కమాల్‌పూర్ పట్టణంలో ఉన్న ఫస్ట్ క్లాస్ జ్యుడీ షియల్ కోర్టులో ఈ సంఘటన జరిగినట్లు బాధితురాలు తెలిపింది. ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్‌పై ఓ అత్యాచార బాధితురాలు సంచలన ఆరోపణలు చేసింది. తనకు జరిగిన అన్యాయం గురించి చెప్పకునేందుకు వెళ్లగా.. ఆ జడ్జి తనపై లైంగిక వేధింపులకు దిగారని మహిళ ఆరోపించింది. తనపై జరిగిన అత్యా చారానికి సంబంధించిన కేసులో బాధితురాలిగా వాంగ్మూలాన్ని ఇచ్చేందుకు మెజిస్ట్రేట్ ఛాంబర్‌లోకి వెళ్లగా.. ఆ జడ్జి ఒక్కసారిగా తన వద్దకు వచ్చి లైంగికంగా వేధించారని మహిళ తీవ్ర ఆరోపణలు చేసింది. దీంతో ఆ జడ్జి ఛాంబర్ నుంచి వెంటనే బయటికి పరుగెత్తుకుంటూ వచ్చి అక్కడ ఉన్న లాయర్లు, తన భర్తకు జరిగిన విషయాన్ని చెప్పినట్లు బాధితురాలు పేర్కొంది. ఈ ఘటనపై అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు జడ్జి, కమాల్‌పూర్ బార్ అసోసియేషన్‌కు ఆ అత్యాచార బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఇదే విషయంపై ఆమె భర్త కూడా కమాల్‌పూర్ బార్ అసోసియేషన్‌కు మరో ఫిర్యాదు ఇవ్వడం ప్రస్తుతం సంచలనంగా మారింది. అయితే ఈ నెల 16 వ తేదీన జరిగిన ఈ ఘటనకు సంబంధించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ ఘటనను తీవ్రంగా పరిగ ణించిన ఉన్నతాధికారులు వెంటనే చర్యలకు ఉపక్రమించారు. విచారణ కోసం కమిటీని కూడా ఏర్పాటు చేశారు.




# ఎక్సలెంట్ విజువల్స్ & ఎమోషన్స్ తో "ఆపరేషన్ వాలెంటైన్" ట్రైలర్

మెగా యంగ్ హీరో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ఎప్పటికప్పుడు కూడా ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ లని అందించడానికి ప్రయత్నిస్తూనే ఉంటాడు అలా తాను చేసిన మరో సరికొత్త ప్రయత్నమే "ఆపరేషన్ వాలెంటైన్". దర్శకుడు శక్తి ప్రతాప్ సింగ్ హద తెరకెక్కించిన ఈ చిత్రం మొదటి నుంచి కూడా మంచి అవుట్ పుట్ తో వస్తుంది అనే బజ్ లో ఉంది. మరి ఆ మధ్య వచ్చిన టీజర్ లో విజువల్స్ కూడా ఆశ్చర్యపరచగా ఇప్పుడు లేటెస్ట్ గా రిలీజ్ చేసిన ట్రైలర్ అంతకు మించి ఉందని చెప్పాలి. 2019 ఫిబ్రవరి 14 న భారత సైన్యంపై జరిగిన ఓ దారుణ ఘటన ఆధారంగా ఈ సినిమా తెరకెక్కినట్టుగా ఇది వరకే కన్ఫర్మ్ కాగా మరి ట్రైలర్ లో మాత్రం దీనితో కూడిన ఎమోషన్స్ మరియు మెయిన్ గా ఆ విజువల్స్ మాత్రం నెక్స్ట్ లెవెల్లో ఉన్నాయి. ఎక్కడా కూడా ఒక్క షాట్ ఇది గ్రాఫిక్స్ అన్నట్టుగా అని పించడం లేదు. ఇక రుద్రా గా వరుణ్ తేజ్ తన రోల్ లో ఇంటెన్స్ గా మరియు డైనమిక్ గా కనిపిస్తున్నాడు. ఇంకా హీరోయిన్ మానుషి చిల్లర్ తెలుగు డైలాగ్స్ ని ఈజ్ గా చెప్పినట్టు కనిపిస్తుంది. అలాగే దర్శకుడు మన దేశపు ఎమోషన్ ని కూడా బాగా హ్యాండిల్ చేసినట్టుగా అనిపిస్తుంది. వీటితో పాటుగా మిక్కీ జే మేయర్ మ్యూజిక్, హరి కే వేదాంతం సినిమాటోగ్రఫిలు బ్యాక్ బోన్ గా నిలి చాయని చెప్పొచ్చు. మొత్తానికి అయితే మేకర్స్ మాత్రం ఈ మార్చ్ 1న మంచి ట్రీట్ ని అందించేలా ఉన్నారని చెప్పాలి. మెయిన్ గా ఆ విమాన విన్యాసాలు మాత్రం బిగ్ స్క్రీన్స్ పై మంచి ఫీస్ట్ ఇస్తాయనిపిస్తుంది.

# 4వ టెస్టుకు టీమిండియాలో మార్పులు

రాంచీ వేదికగా ఈనెల 23 నుంచి ఇంగ్లాండ్-భారత్ 4వ టెస్టు ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో భారత జట్టులో 2, 3 మార్పులు జరుగనున్నాయి. ఈ మ్యాచ్‌లో బుమ్రాకు రెస్టు, కేఎల్ రాహుల్ రీఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. పాటీదార్ స్థానంలో రాహుల్, బుమ్రా ప్లేస్‌లో ముకేశ్/ఆకాశ్ దీప్ ఆడే ఛాన్స్ ఉంది. ఒక వేళ పిచ్ స్పిన్‌కు అనుకూలిస్తే పేసర్‌కి బదులు స్పిన్నర్‌ను(అక్షర్/ సుందర్) తీసుకోవచ్చని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు.





# కేంద్రం ఆఫర్ తిరస్కరణ

కనీస మద్దతు ధర(ఎంఎస్పీ)కు చట్టబద్ధత తదితర డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వానికి, రైతు సంఘాలకు మధ్య ప్రతిష్టంభన కొన సాగుతోంది. సమస్య పరిష్కారానికి కేంద్ర మంత్రుల కమిటీ చేసిన తాజా ప్రతిపాద నలను కూడా రైతు సంఘాల నేతలు తిర స్కరించారు. అవి రైతులకు మేలు చేసేవి కాదని నేతలు జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్, శర్వాన్‌సింగ్ పంథేర్ తదితరులు సోమవారం కుండబద్దలు కొట్టారు. ప్రతి పాదనలపై సంఘాలన్నీ చర్చించుకున్న మీదట ఈ నిర్ణయానికి వచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. తమ 'ఢిల్లీ చలో' ఆందోళన బుధవారం ఉదయం 11 నుంచి శాంతి యుతంగా కొనసాగుతుందని ప్రక టించారు. దాంతో సమస్య మొదటి కొచ్చింది. రైతు సంఘాలతో ఆదివారం సాయంత్రం మొదలైన కేంద్ర మంత్రుల కమిటీ నాలుగో దశ చర్చలు అర్ధరాత్రి తర్వాత ముగిశాయి. చర్చల్లో మంత్రులు పీయూష్ గోయల్, అర్జున్ ముండా, నిత్యానంద రాయ్‌తో పాటు పంజాబ్ ముఖ్యమంత్రి, ఆప్ నేత భగవంత్ మాన్ కూడా పాల్గొన్నారు. 'ఐదేళ్ల ఒప్పంద' ప్రతి పాదనను మంత్రులు తెరపైకి తెచ్చారు. ప్రభుత్వంతో కుదుర్చుకున్న రైతుల నుంచి పప్పు ధాన్యాలు, మొక్కజొన్న, పత్తి పంటలను ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని చెప్పారు. ఆ పంటలకు ఐదేళ్లపాటు ఎంఎస్‌పీ చెల్లింపుకు సుముఖత వ్యక్తం చేశారు. వారి నుంచి ఎంత పంటనైనా కొనుగోలు చేస్తామన్నారు. ఇది వినూ త్నమైన ఆలోచన అని అనంతరం గోయల్ మీడియాతో చెప్పారు. "ఐదేళ్లపాటు ఎంఎస్‌పీకి ఆయా పంటల కొనుగోలుకు ఎన్‌సీసీఎఫ్, నాఫెడ్ వంటి ప్రభుత్వ రంగ సహకార సంఘాలు రైతులతో ఒప్పందం కుదుర్చుకుంటాయి. ఇందుకు ఒక పోర్టల్ అభివృద్ధి చేస్తాం" అని చెప్పారు. కనీస మద్దతు ధరకు ఇప్పటికిప్పుడు చట్టబద్ధత అసాధ్యమని తేల్చిప్పారు. ఈ ప్రతిపాదనపై రైతులు, నిపుణులతో చర్చించి రెండు మూడు రోజుల్లో నిర్ణయం తీసుకుం టామని పంథేర్ సోమవారం ఉదయం చెప్పారు. అప్పటిదాకా 'ఢిల్లీ చలో' కార్య క్రమాన్ని నిలిపేస్తున్నామన్నారు. కానీ ప్రతిపాదనలను తిరస్కరిస్తు న్నామంటూ రైతు నేతల నుంచి రాత్రికల్లా ప్రకటన వెలువడింది.



# హాట్‌హాట్‌గా జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ మీటింగ్

రెండో రోజు జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశం హాట్‌హాట్‌గా సాగుతోంది. మంగళవారం ఉదయం మేయర్ గద్వాల విజ యలక్ష్మి అధ్యక్షతన బల్దియా సర్వసభ్య సమావేశం మొదలైంది. ఈ సందర్భంగా సభలో కౌన్సిలర్లు ప్రజా సమ స్యలను ఎకరువు పెడుతున్నారు. హైదరాబాద్‌లో కుక్కల బెడద తీవ్రంగా ఉందని.. కుక్కలు కరిసి జనాల ప్రాణాలు పోతున్నాయని.. అయినా పట్టించుకోరా అంటూ అధికా రులను కార్పొరేటర్లు నిలదీశారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో స్పోర్ట్స్ తక్కువ, ఫంక్షన్స్ ఎక్కువ అని కార్పొ రేటర్లు చెబుతున్నారు.

**బీజేపీ కార్పొరేటర్ల ఆవేదన..**

కార్పొరేటర్లను అధికారులు పట్టించుకోవడం లేదంటూ బీజేపీ కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు కార్పొరేటర్లను కుక్కల కన్నా హీనంగా చూస్తున్నారన్నారు. కనీసం అధికారులు తమ ఫోన్లు కూడా ఎత్తడం లేదని కార్పొ రేటర్ల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు తాము ఏమి సమాధానం చెప్పాలని కార్పొరేటర్లు ప్రశ్నించారు. ప్రస్తుతం జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశం కొనసాగుతోంది. కాగా.. నిన్నటి కౌన్సిల్ సమావేశం వాడీవేడీగా జరిగిన విషయం తెలిసిందే. ఈరోజు లంచ్ లోపు గ్రేటర్ హైదరాబాద్ సమ స్యలపై చర్చ జరుగనుంది. మధ్యాహ్నం లంచ్ తరువాత 2024 -25 ఆర్థిక సంవత్సరానికి రూ.8437 కోట్ల జీహెచ్‌ఎంసీ బడ్జెట్‌ను మేయర్ ప్రవేశపెట్టనున్నారు. రూ.7937 కోట్ల సాధారణ బడ్జెట్, రూ.500 కోట్ల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం బడ్జెట్‌ను రూపొందించారు.

# ఉరేసుకుని 5వ తరగతి విద్యార్థిని బలవన్మరణం

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పెదకొండే పూడిపూడికి చెందిన ఈరేటి వసంత (10) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి చదువుతోంది. బాలిక తల్లి మానసిక స్థితి సరిగ్గా లేదు. దాంతో దమయంతి (70) అనే వృద్ధురాలి వద్ద ఉంటోంది. ఎప్పటిలాగే సోమవారం స్కూల్‌కి వెళ్లిన వసంత.. మధ్యాహ్నం ఇంటికి వెళ్లి ఉరే సుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టు మార్టంకు తరలించారు.

# పన్ను చెల్లింపు దారులకు భారీ ఊరట!

ఒక్కో పన్ను చెల్లింపుదారునకు సంబంధించి పన్ను డిమాండ్ రూ.లక్షవరకు ఉంటే, వాటిని ఆదాయపుపన్ను శాఖ ఉపసంహరించు కోనుంది. ఇటీవల బడ్జెట్లో ఇందుకు సంబంధించి ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ పథకాన్ని ప్రకటించడం తెలిసిందే. దీనికి సంబంధించి ఆదాయపుపన్ను శాఖ అత్యున్నత నిర్ణయాల మండలి సీబీడీటీ ఆదేశాలు జారీ చేసింది. 2015-16 అసెస్ మెంట్ సంవత్సరం వరకు పన్ను చెల్లింపు దారులకు సంబంధించి మొత్తం పన్ను బకాయి రూ.లక్షవరకు ఉంటే వారికి వెసులుబాటు లభించిన ట్లయింది. అసెస్ మెంట్ సంవత్సరం 2011-12 నుంచి 2015-16 వరకు




రూ.10 వేల చొప్పన ఉంటే వాటిని ఉపసం హరించుకోనున్నట్లు సీబీడీటీ తెలిపింది. ఈ ప్రకటనతో మొత్తం రూ.3.500 కోట్లు విలువ చేసే పన్ను డిమాండ్ లను కేంద్రం వెనక్కి తీసుకోనుంది. అసలు చెల్లించాల్సిన పన్ను, దానిపై వడ్డీ, పెనాల్టీ, సెస్,సర్ ఛార్జీ అన్నీ కలిపిన తర్వాతే రూ.లక్ష పరిమితి అమలు కానున్నట్లు సీబీడీ స్పష్టం చేసింది.



# నేను లక్కీ గర్ల్!

ప్రపంచ సుందరి కిరీటాన్ని గెలుచుకుంది. ప్రస్తుతం మానుషీ చిల్లర్.. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సరసన ఆపరేషన్ వాలంటైన్ అనే అనే చిత్రం లో నటిస్తోంది.ఇండియన్ ఎయిర్ ఫోర్స్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. పాన్ ఇండియా చిత్రం గా రిలీజ్ అవుతున్న ఈ మూవీ కోసం వరుణ్ తేజ్, మానుషీ చిల్లర్ ఇండియా మొత్తం తిరుగుతూ ప్రమోషన్స్ చేస్తున్నారు.ప్రపంచ సుందరి కిరీటం గెలుచుకున్న మానుషీ చిల్లర్ మీడియా ముందు కనిపిస్తే సినిమాకంటే బ్యూటీ కి సంబంధించిన ప్రశ్నలే ఎక్కువ ఉంటాయి.అపరేషన్ వాలంటైన్ చిత్రం పాన్ ఇండియా ఇండియా మూవీగా రిలీజ్ కి రెడీ అవుతుండడంతో వరుణ్ తో కలసి ఈ యంగ్ బ్యూటీ ప్రమోషన్స్ చేస్తోంది.మానుషీ చిల్లర్ తాజాగా షేర్ చేసిన ఫొటోస్ మైండ్ బ్లాక్ అయ్యేలా ఉన్నాయి. నీలి మబ్బు కమ్మే సినట్లు బ్లూ డ్రెస్ లో మానుషీ ఇస్తున్న ఫోజులు వైరల్ అవుతున్నాయి.క్లీవేజ్ అందాల తో మానుషీ ఇస్తున్న ఫోజులకు యువత మైకం లో మునిగిపోతున్నారు.